గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్.రవికుమార్

సివిల్ మిస్సిలేనియస్ అప్పీల్ నెం. 200/2016

తీర్పు:

III అదనపు డిస్ట్రిక్ మరియు సెషన్స్ జడ్జి, ఆర్.ఆర్.జిల్లా, ఎల్.బి.నగర్ వారు ఐ.ఏ.నెం.276/2015లోని ఓ.ఎస్.నెం.684/ 2015 లో తేది.30-09-2015 నాడు జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా, ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేయబడినది.

2. దీనిలోని అప్పీలు దార్లే ఓ.ఎస్.సంఖ్య.684/2015ను దాఖలు చేసిన వాదులు అట్టి ఓ.యస్.ను ప్లైంట్ షెడ్యూల్ ఆస్తుల విభజన కొరకు దాఖలు చేసిరి. మరియు ప్లైంట్ 'ఏ' ను మరియు 'బి' షెడ్యూల్ ఆస్తులలో 4/9వ వంతును వారికి హక్కుగా కోరిరి. అట్టి సూట్ లో వారు ఐ.ఏ.సంఖ్య. 276/2015ను దాఖలు చేసి తాత్కాలిక ఇన్ ఇంజక్షన్ ద్వారా ప్రతివాదులు ప్లైంట్ షెడ్యూల్ ఆస్తులను సూట్ పరిష్కారము కాక ముందు వేరే వ్యక్తులకు అన్యాక్రాంతము చేయకుండా వారిని నిరోధించి, ఉపశమనము కల్గించాలని మనవి చేసిరి.అట్టి అప్లికేషన్ను ప్రతివాదులు ఎదుర్కొనగా ఇరువైపుల కక్షిదారుల యొక్క వాదనలు, ప్రతివాదనలు పరిశీలించి, ట్రయల్ కోర్టు అట్టి అప్లికేషన్ను

కొట్టి వేసేను. ప్లైంట్ షెడ్యూల్ ఆస్తులు, వారి పూర్వీకుల ఆస్తులనియూ, పూర్వీకుల ఆస్తుల నిధుల నుండి, అట్టి ఆస్తులను *సంపాదించిరని, వాదులు* ఎలాంటి మెటీరీయల్ కనీసము బాహ్యముగా చూపగల మెటీరీయల్ను కోర్టులో ప్రవేశ పెట్ట లేకపోయిరని తీర్మానిస్తూ, ట్రయల్ కోర్టువారు, అట్టి అప్లికేషన్ను కొట్టివేసిరి. దాని వలన వ్యధ చెందిన వాదులు అప్పీలును దాఖలు చేసిరి.

**3.** ఇరువైపుల వాదనలు విన్నాము.

*4.* చెప్పాలంటే ఆస్తులు పితరులు సంపాదించినవా (పిత్రార్జితమా) లేక స్వంతముగా సంపాదించినవా (స్వార్జితము) అను అంశము సూట్లో పూర్తి విచారణ జరిగిన తర్వాతనే నిర్ణయించవలెను.అట్టి ఆస్తులు పిత్రార్జితమని వాదులు బాహ్యముగా ఎలాంటి మెటీరీయల్ను చూపించలేనందున వారు ఇన్ ఇంజక్షన్ ఉపశమనమును పొందలేరు.ఇరువైపుల నుండి *మనవులను మరియు* ఇరువైపుల వారి వాదోపదవాదములను పరిశీలించిన పిమ్మట, ట్రయల్ కోర్టు వారు ట్రయల్ను నిర్వహించి, లిస్ పెండెన్స్ సూత్రము ప్రకారము వాది యొక్క హక్కులను పరిరక్షణ చేస్తూ, సూట్ను పరిష్కరించాలని ట్రయల్ కోర్టు వారిని ఆదేశించుట ద్వారా ఈ అప్పీలు పరిష్కరించాలని నా అభిప్రాయము.

**5.** ఆ ప్రకారము అప్పీలు పరిష్కరించబడేను. క్రింది కోర్టువారు సూట్ కు వీలైనంత త్వరగా పరిష్కరించవలెననియూ, అలా పరిష్కరించునపుడు వారు ఇంటర్

లోకూటరీ ఉత్తర్వులోని పరిశీలన, ప్రభావితము కాకూడదని క్రింది కోర్టు వారిని ఆదేశించడమైనదిఖర్చులు లేవు.ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే అవి కొట్టివేయబడును.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

4 ఆగష్టు,2016